క్లుప్తంగా

శాట్స్ చైర్మన్‌ను కలిసిన కృష్ణచైతన్య



పుష్పగుచ్ఛం అందజేస్తున్న కృష్ణచైతన్య

ఖమ్మంమయూరిసెంటర్: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ (శాట్స్) చైర్మన్‌గా నియమితులైన ఈడిగ ఆంజనేయ గౌడ్‌ను బీఆర్‌ఎస్ యువజన విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య గురువారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంజనేయగౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాలకు వితరణ

కూసుమంచి: మండలంలోని తురకగూడెం ప్రాథమిక పాఠశాలకు గురువారం పలువురు వితరణలు అందజేశారు. ఎస్‌ఎంసీ చైర్మన్ కొమ్ము స్రవంతి, విజేత కోచింగ్ సెంటర్ నిర్వాహకులు వెంకట్రావు బీరువాను, సర్పంచ్ కన్నెబోయిన కౌసల్య, రూ.10 వేల విలువైన ప్లేట్లు, కుర్చీలు, మాజీ సర్పంచ్ కొమ్ము సత్యం కలర్ టీవీని వితరణగా అందజేశారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా సుధాకర్



ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఖమ్మం నగరానికి చెందిన వేల్పుల సుధాకర్ నియమితులయ్యారు. గురువారం పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ నియామకపత్రం పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సుధాకర్‌ను పలువురు అభినందించారు.

స్పెషల్ పీపీ హైమావతికి ప్రశంసాపత్రం



హైమావతి

ఖమ్మంలీగల్: ఖమ్మం ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి.హైమావతి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రం అందుకున్నారు. స్పెషల్ కేటగిరీలో నిబంధనలు పక్కాగా అమలుచేసినందుకు గాను హైదరాబాద్‌లో డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ వైజయంతి, ఖమ్మం ఫోర్త్ పోలియో జడ్జి విజయసేన్‌రెడ్డి ఆమెకు ప్రశంసాపత్రం అందజేశారు.

విద్యార్థులకు ప్రోత్సాహకం

రఘునాథపాలెం: గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం రఘునాథపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చావా బోసుబాబు ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులు 2021–22 ఏడాదిలో ప్రతీ తరగతి నుంచి విద్యలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందించారు. ప్రధానోపాధ్యాయులు పి.శిరీష, ఎస్‌ఎంసీ చైర్మన్ స్వాతి, సర్పంచ్ శారద, ఎం.వెంకటరమణ, తాతా రఘురాం, రైతువేదిక కన్వీనర్ నల్లమోతు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	వాల్తేరు వీరయ్య, పఠాన్
వినోద	వారసుడు
సాయిరాం	వీరసింహారెడ్డి
ఆదిత్య	పఠాన్
శ్రీనివాస	వాల్తేరు వీరయ్య
సుందర్	హంట్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	2 / 10
వంకాయ	36		
బెండకాయ	66	పాలకూర	3 / 20
పచ్చిమిర్చి	26		
కాకర	36	చుక్కకూర	2 / 10
బీర	50		
దొండ	40	తోటకూర	2 / 10
పొట్లకాయ	40		
చిక్కుడు	76	గోంగూర	2 / 10
గోరుచిక్కుడు	40		
క్యాబేజీ	16	మెంతికూర	5 / 20
క్యాలీఫ్లవర్	28		
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1 / 30
చామగడ్డ	64		
క్యారెట్	26	పుదీన	1 / 20
క్యాప్సికం	46		

-ఖమ్మం వ్యవసాయం

మువ్వన్నెల రెపరెపలు



భారతమాత వేషధారణలో చిన్నారి

ఘనంగా గణతంత్ర దినోత్సవం

గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాలు, పలు రాజకీయ పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం ఔన్నత్యాన్ని తెలిపారు. పలువురు అధికారులను, సేవలందించేవారిని సత్కరించారు. విద్యార్థులు వేషధారణలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

– సాక్షి నెట్‌వర్క్



కూసుమంచి: నవోదయ విద్యాలయంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



క్యాంపు కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి



పొంగులేటి క్యాంపు కార్యాలయంలో..



ఖమ్మం మామిళ్లగూడెం: పూలే ప్రాంగణంలో..



ఖమ్మంక్రైం: ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ యూనియన్ కార్యాలయంలో..



ఖమ్మంరూరల్: తహసీల్దార్ కార్యాలయంలో..



నేలకొండపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో..



తిరుమలాయపాలెం: తహసీల్‌లో..



ఖమ్మం అర్బన్: వీవీసీ, వీఆర్‌ఏ ఆధ్వర్యంలో..



రఘునాథపాలెం: ఎంపీడీఓ కార్యాలయం ఎదుట..



ఖమ్మం వైద్యవిభాగం: వైద్యులు రాఘవరెడ్డిని సన్మానిస్తున్న ఐఎమ్‌ఏ సభ్యులు



ఆటో స్టాండ్‌లో వేడుకల్లో కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్‌రావు, తదితరులు



ఖమ్మంమయూరిసెంటర్: వేడుకల్లో వైఎస్సార్‌టీపీ అసెంబ్లీ ఇన్‌చార్జి కృష్ణమోహన్, నాయకులు



విద్యుత్ కార్యాలయం వద్ద..



మంత్రి పువ్వాడ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని, నాయకులు..



డీసీసీ కార్యాలయంలో అధ్యక్షుడు దుర్గాప్రసాద్, నాయకులు



వైఎస్సార్‌టీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సుధీర్‌బాబు, నాయకులు



సీపీఐ జిల్లా కార్యాలయంలో జెండా వందనం..



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ

ఆడబిడ్డలకు అండగా కల్యాణలక్ష్మి



చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఖమ్మంరూరల్: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డలు ఇబ్బంది పడకుండా వారికి అండగా ఉండటానికి ఈ మహత్తరమైన కార్యక్రమం చేపట్టిందన్నారు. అనంతరం బారుగూడెంలో లక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్యస్వామిల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. ఆరెంపులలో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్‌ఎస్ నాయకుడు చుంచు నారాయణను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమా, జెడ్పీటీసీ ఏ వరప్రసాద్, తహసీల్దార్ టి.సమా, గూడా సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి

తిరుమలాయపాలెం: గడగడపకు కాంగ్రెస్ పార్టీ విధానాలను అధికారంలోకి వచ్చాక పార్టీ చేపట్టే కార్యక్రమాలను వివరిస్తూ పార్టీని బలోపేతం చెయ్యాలని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని తిప్పారెడ్డిగూడెంలో హాత్ సే హాత్ జోడో యాత్రను పార్టీ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. పాలేరులో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మందడి ఇజ్రాయిల్, బాజా సత్యనారాయణ, ఉన్నం రాజశేఖర్, ఎంపీటీసీ పాప్యానాయక్, అజ్మీర బాలాజీ, పోట్ల కిరణ్, అశోక్, ప్రసాద్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఖమ్మం సహకారనగర్: భారత్ జోడోయాత్రకు అనుసంధానంగా ఏఐసీసీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో అభియాత్ర గురువారం నుంచి ప్రారంభమైనట్లు టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్‌లు తెలిపారు. దేశ సమైఖ్యత, సమగ్రత కోసం రాహుల్‌గాంధీ యాత్ర చేస్తున్నారన్నారు.



తిరుమలాయపాలెం: హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో నాగేశ్వరరావు, నాయకులు



ఖమ్మం సహకారనగర్: ర్యాలీలో నాయకులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని నయబజార్ పాఠశాలలో 1979వ బ్యాచ్ విద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవటంతో పాటు వివి పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. మునగాల నర్సింహారావు, లగడపాటి రామారావు, వంకాయల రమేష్, దుర్గాప్రసాద్, పిల్లి ప్రసాద్, శ్రీమన్నారాయణ, హరికృష్ణ పాల్గొన్నారు.

వైభవంగా వసంత పంచమి



ఖమ్మంగాంధీచౌక్: శ్రీ రామకృష్ణ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం..



ఖమ్మంసహకారనగర్: క్రియేటివ్ పాఠశాలలో..

ఖమ్మంగాంధీచౌక్: వసంత పంచమి సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రీటౌన్ గుట్టల బజార్‌లో ఉన్న శ్రీ రామకృష్ణ విద్యాలయంలో గురువారం శాస్త్రోక్తంగా సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహించారు. సరస్వతీ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించిన అనంతరం పండితులు బాలబాలికలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానాచార్యులు సంతోష్ గౌతం ఆధ్వర్యంలో పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ఖమ్మంగాంధీచౌక్: సినీ నటుడు కృష్ణ సంస్మరణ సభ గురువారం ఖమ్మం నగరంలోని వర్తక సంఘ భవనంలో అభిమాన సంఘాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించగా, పలువురు అభిమానులు రక్తదానం చేశారు. త్రీటౌన్ సీఐ సర్వయ్య, కార్పొరేటర్లు సరస్వతి, తోట ఉమారాణి వీరభద్రం, శ్రీనివాస థియేటర్ మేనేజర్ పురుషోత్తమరెడ్డి, ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ దిగుమతి శాఖ ప్రతినిధి సోమారపు సుధీర్‌కుమార్, సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ సేన జిల్లా గౌరవాధ్యక్షుడు తోట రంగారావు, జిల్లా అధ్యక్షుడు దేవభక్తిని కిషోర్ బాబు, ఉపాధ్యక్షుడు చింతమల్ల గురుమూర్తి, నగర అధ్యక్షుడు నాగార్జున, బ్రహ్మం, సంపత్‌కుమార్, నల్లబెల్లి గౌతం, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ కేసులో హిజ్రాల అరెస్టు

తిరుమలాయపాలెం: మండలంలోని కొక్కిరేణి స్టేజీ వద్ద ఉపాధ్యాయుడిని బెదిరించి రెండు తులాల బంగారు గొలుసు లాక్కున్న ఘటనలో రాజమండ్రికి చెందిన నలుగురు హిజ్రాలను గురువారం పోలీసులు అరెస్టు చేశారు. ఈనెల 2న హెచ్‌ఎం పోట్ల కోటయ్య విధులు ముగించుకుని ఖమ్మం వెళ్తుండగా కొక్కిరేణి స్టేజీ సమీపంలో ఆటోలో వచ్చిన నలుగురు హిజ్రాలు దొరబాబు, నాని, జగన్, రమణ ఆయనను బెదిరించి రెండు తులాల బంగారు గొలుసు లాక్కున్నారు. విచారణ చేపట్టిన పోలీసులు నలుగురిని అరెస్టు చేయగా, గతంలో వీఎం.బంజర పోలీస్‌స్టేషన్ పరిధిలో కూడా నేరాలకు పాల్పడినట్లు గుర్తించారు.

సన్మానం...

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 46వ డివిజన్‌లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో గురువారం పారిశుధ్య కార్మికులను, అంగన్‌వాడీ టీచర్లను సత్కరించారు. బొల్లేపల్లి విజయ్, బాల్దె నాగేశ్వరరావు, దేవర వెంకన్న, తొగరు భాస్కర్, కన్నం రమేష్, గోధుమల శ్రీనివాసరావు, శనిగరం ఉప్పలయ్య, కాటం కొమురయ్య, యాదయ్య, కాల్వొడ్డు శ్రీను, ఆంజనేయులు, విజయ్ పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం గ్రామ పంచాయతీ వర్కర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన కొమ్ము వీరస్వామిని ఎంపీడీఓ జయరాం ఇతర అధికారులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా వీరస్వామి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేశ్వరి, ఏఓ సీతారాంరెడ్డి, ఏపీఓ కోలేటి నర్సింహారావు, సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ గోళ్ల రేణుక, పంచాయతీ కార్యదర్శి సునీత, వార్డు సభ్యులు కొమ్ము శ్రీను, విజయ, పచ్చిపాల మల్సూర్, రమేష్, సునీత, శ్రీదేవి పాల్గొన్నారు.

మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన



పూజలు చేస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మంరూరల్/ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం రూరల్ మండలంలో, నగరంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పర్యటించారు. బారుగూడెంలో లక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్యస్వామిల ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. వివాహాది శుభకార్యక్రమాలకు హాజరయ్యారు. వధూవరులను దీవించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, దుంపల రవికుమార్, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, సూదగాని ఉపేందర్, ఎం.వెంకటేష్, గునిగంటి రమేష్, షేక్ ఇమామ్ భాయ్, భీమనాథుల అశోక్ రెడ్డి, చింతమళ్ల గురుమూర్తి, రాధాకృష్ణ, తాళ్లూరి రాము, జ్యోతిర్మయి, శ్రావణ్ కుమార్, కృష్ణ పాల్గొన్నారు.

'బీజేపీ మళ్లీ గెలిస్తే రాజ్యాంగాన్నే మారుస్తుంది'



సంతకాల సేకరణ ప్రారంభిస్తున్న వెంకటేశ్వరరావు

నేలకొండపల్లి: కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యంగాన్ని మారుస్తుందని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు అన్నారు. బీసీల రిజర్వేషన్లు యాభై శాతానికి పెంచాలనే డిమాండ్ చేపట్టిన కోటి సంతకాల సేకరణను గురువారం ఆయన నేలకొండపల్లిలో ప్రారంభించి మాట్లాడారు. రాజ్యంగాన్ని మార్చేందుకు కుట్ర పన్నిన బీజేపీ.. ముస్లిం, క్రిస్టియన్లకు ఓటు హక్కు లేకుండా చేయాలని యత్నిస్తోందని ఆరోపించారు. కాగా, వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాల్లో బీఎస్పీ పోటీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పీ.సీ. వీరస్వామి, నాయకులు వడ్లమూడి రాజా, బత్తిని గోపి తదితరులు పాల్గొన్నారు.

'పరపతి' బదిలీలను రద్దు చేయాలి



మాట్లాడుతున్న నాగిరెడ్డి

ఖమ్మం సహకారనగర్: పరపతి బదిలీలను తక్షణమే రద్దు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 317 జీఓతో ఇతర జిల్లాలకు వెళ్లిన ఉపాధ్యాయులను స్థానికేతరులుగా మార్చారని, ఆ తర్వాత 317జీవో బాధితులను అవసరం మేరకు జిల్లాకు కేటాయించినప్పుడు ఎక్కడ మారుమూల ప్రాంతాలకు పోస్టింగ్‌లిచ్చారన్నారు. ఒక వైపు సాధారణ బదిలీలకు షెడ్యూల్ విడుదల కాగా పరపతి ఉన్న వారికి బదిలీలు చేస్తున్నారని, ఇది సరైన విధానం కాదన్నారు. జీవో ప్రకారం చేయాల్సిన స్పౌజ్ బదిలీలు 19 జిల్లాల్లో ఆపేయటం అనాలోచిత చర్య అన్నారు. ఈ సమావేశంలో నాయకులు వి.వెంకటేశ్వరరావు, ఎస్.విజయ్, నాగుల్‌మీరా, ఆకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భూమి తీసుకుని రోడ్డున పడేశారు..



ధర్నా చేస్తున్న బాధితులు

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాధారం విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి తీసుకుని ఉపాధి కల్పించకుండా రోడ్డున పడేశారంటూ గురువారం నిరసన తెలిపారు. గ్రామంలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎనిమిదేళ్ల క్రితం సన్నకారు రైతులైన ఆకుల నర్సింహారావు – నిఖిల నుంచి 12 గుంటల భూమి తీసుకున్నారు. ఆ సమయాన సబ్‌స్టేషన్‌లో ఉద్యోగం ఇస్తామని చెప్పగా, హామీ నెరవేర్చకపోవడంతో నర్సింహారావు కుటుంబం ధర్నాకు దిగింది. ఎనిమిదేళ్లుగా తిరుగుతున్న పట్టించుకోవడం లేదని, ఇకనైనా స్పందించాలని కోరారు. వీరికి మారిశెట్టి వెంకటేశ్వరరావు, తోట సైదులు, ఆకుల హరిష్, ఆకుల సుధాకర్, దేవేందర్, పుల్లారావు, వెంకటేష్ తదితరులు సంఘీభావం తెలిపారు.